

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

06 జూన్ 2025 పేజీలు : 08




- సీఎం చంద్రబాబు లక్ష్య సాధనకు నడుం బిగిద్దాం
- ఒకేరోజు కోటి మొక్కలు నాటడం గొప్ప విషయం
- ఒక మొక్క మంచి స్నేహితుడితో సమానం
- వన మహోత్సవంలో ఎంపీ వేమిరెడ్డి

## పర్యావరణ పరిరక్షణలో.. యువత భాగం కావాలి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని పెంచే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పర్యావరణ సంరక్షణలో యువత భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు రూరల్ పరిధిలోని నగరవనంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఇన్‌ఛార్జి కలెక్టర్ కార్తిక్, డీఎఫ్‌వో మహ్మద్ బాషా, ఆర్డీవో అనూష, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు వన మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఐక్య రాజ్యసమితి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 1 కోటి -మిగతా 2లో





ప్రజల్లో నాన్నపై ఉన్న అభిమానం ఆపితే ఆగేది కాదని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత పేర్కొన్నారు. గురువారం జిల్లా వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

## ప్రజల్లో నాన్నపై ఉన్న అభిమానం.. ఆపితే ఆగేది కాదు

### మాజీ మంత్రి కుమార్తె కాకాణి పూజిత

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి, వాడవాడలా నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి, వారి నిరసనను తెలిపారని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నాని కాకాణి పూజిత పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అరకొరగా పథకాలు అందిస్తూ, ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై అసంతృప్తితో, ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు నిరసన తెలుపుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో పాటు శాంతిభద్రతలు ఎక్కడా క్షీణించకుండా సుపరిపాలనను అందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ప్రజలతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమమే వెన్నుపోటు దినం అన్నారు. ప్రభుత్వం, అధికారులు ప్రజల సంక్షేమం కోసం పని చేయాలన్నారు. అధికారులు పరిధి దాటి ప్రజలపై నియంతలా ప్రవర్తిస్తున్నారు, ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై ఒక నియంతలా -మిగతా 2లో

### వెన్నుపోటుకు జగన్

## బ్రాండ్ అంబాసిడర్

### నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటుకు జగన్మోహన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు. వెన్నుపోటు అనే పదాన్ని ఉచ్చరించే అర్హత జగన్‌కి కానీ.. వైసీపీ నేతలు కానీ లేదని అయన వ్యాఖ్యానించారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. మిగతా 2

## నేటి నుంచి మెగా డీఎస్సీ

- పరీక్షల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు
- అభ్యర్థులందరూ హాల్ టికెట్‌తోపాటు గుర్తింపు కార్డు తీసుకురావాలి
- అభ్యర్థుల సందేహాలకు హెల్ప్‌డెస్క్ నెంబర్లు ఏర్పాటు
- ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో మెగా డీఎస్సీ - 2025 పరీక్షలు శుక్రవారం నుంచి మొదలుకానున్నాయి. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 8 పరీక్షా కేంద్రాల్లో 31,221 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు -మిగతా 2లో

### ప్రజల సమస్యల

## పరిష్కారమే ధ్యేయం

- ఇళ్ల స్థలాలు లేనివారు ఎవరూ ఉండకూడదు
- ఎంపీ వేమిరెడ్డి సహకారంతో రూ.76 లక్షలతో పాటూరులో చేనేత క్లస్టర్
- సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించండి
- ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే



02

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఇళ్ల స్థలాలు లేనివారు ఎవరూ ఉండకూడదు
- ఎంపీ వేమిరెడ్డి సహకారంతో రూ.76 లక్షలతో పాటూరులో చేనేత క్లస్టర్
- సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించండి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో మొక్కలు నాటారు. పేదల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి వారికి అవసరమైన పనులు చేయించుకోవాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో 76 లక్షల వ్యయంతో పాటూరు చేనేత క్లస్టర్ వచ్చిందని వివరించారు. రాబోయే రోజుల్లో ఎస్టీ ప్రజలకు మరింత మేలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామంలో ఎస్టీ ప్రజలు ఎవరైనా ఉండి వారికి పక్కా ఇళ్లు లేకపోయినా, స్థలాలు లేనివారికి తప్పకుండా ఇంటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అలాగే అవినీతికి తావు లేని అభివృద్దే తమ నినాదమని, సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గుమళ్లదిబ్బ గ్రామంలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చాయని, సమస్యలను వీలైనంత త్వరగా దశలవారీగా పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోవూరు టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ సంరక్షణలో యువత భాగం కావాలి

*(మొదటి పేజీ తరువాయి)*

మొక్కలు నాటడం గొప్ప విషయమని, జిల్లాలో అధికారులు 4.25 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారన్నారు. విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండులు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30.5 శాతం మేర పచ్చదనం ఉందని, ఈ పచ్చదనాన్ని 2047 నాటికి 50 శాతానికి పెంచాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఒక మొక్క మంచి ఫ్రెండ్‌తో సమానమని, చెట్లు నరకకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాగే నీటి దగ్గరి నుంచి పీల్చే గాలి వరకు కాలుష్యం పెరిగిపోయిన నేపథ్యంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడితే రాష్ట్రం క్లీన్ అండ్ గ్రీన్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్‌ను నిరోధించటానికి అందరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. ప్రజారోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ నిషేధానికి అందరూ కలిసికట్టుగా కృషి చేసి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్, రీప్లేస్ అనే నాలుగు విధానాలతో కృషి చేయాలన్నారు. రోజువారీ వినియోగంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌కు బదులుగా జూట్, వుడ్‌తో చేసిన వస్తువులను ఉపయోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధం కేవలం నినాదంగానే కాకుండా ప్రజలందరి జీవన విధానంలో భాగమైనప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం పర్యావరణ సంరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ



చేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యార్థినులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో నాన్నపై ఉన్న అభిమానం.. ఆపితే ఆగేది కాదు

*(మొదటి పేజీ తరువాయి)*

వ్యవహరిస్తుందని, శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుంటే అడుగడుగునా ఆటంకాలు సృష్టించారన్నారు. నాయకులు, ప్రజల సమస్యల గురించి మాట్లాడకూడదనే విధంగా వీరి వ్యవహారం ఉందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా.. ప్రజలు అంతే ఉత్సాహంతో, నిరసన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు. ప్రజల కోసం పోరాడే వారికి ప్రజలు అండగా నిలుస్తారన్నమాట నిన్న వేలాది మందితో జరిగిన నిరసన కార్యక్రమం ఒక ఉదాహరణ అన్నారు. అధికారులు మీడియాను కూడా అడ్డుకున్న పరిస్థితిని చూశామన్నారు. కూటమి ప్రభుత్వంలో పత్రికలకు కూడా స్వేచ్ఛగా వ్యవహరించే పరిస్థితులు లేవా ! అని ప్రశ్నించారు. ప్రజలను, ప్రజల కోసం పోరాడే నాయకులను ఆపేందుకు ప్రయత్నించారు చివరకు.. మీడియా గొంతును కూడా నొక్కాలని చూశారన్నారు. అధికారులు ప్రజల కోసం పని చేయాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అంతిమంగా ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రథమం అన్నారు. తమ నిరసనను తెలియజేయడానికి వచ్చిన ప్రజలపై, అధికారులు విరుచుకుపడటం అధికార దుర్వినియోగానికి అద్దం పడుతుందన్నారు. ఇటువంటి చర్యలకు దేవుడు రేపటి రోజున ప్రతి దానికి సమాధానం ఇస్తాడన్నారు. నాన్నని జైల్లో పెట్టినా, కార్యకర్తలు, నాయకులను ఇబ్బందులకు గురి చేసినా, కేసులు పెడతామని భయపెట్టినా, వాటన్నింటిని దాటి నిరసన కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయడం సంతోషాన్ని కలిగించిందన్నారు. అరెస్టులతో, కేసులతో నాన్నపై సర్వేపల్లి ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఆపలేరన్నారు. నిరసన కార్యక్రమంలో అధికారులు మమ్మల్ని అడుగడుగున అడ్డుకున్నా, మాకు రక్షణగా సర్వేపల్లి ప్రజలు నిలబడ్డారన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాకు నాయకుడు మాత్రమే కాదు మార్గదర్శి కూడా.. అని, కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కార్యక్రమం చేపట్టలేదని అవహేళనతో అడ్డంకులు సృష్టించినా వారందరికీ ఈ కార్యక్రమం విజయవంతం కావడం చెంపపెట్టు అన్నారు. మేము కార్యక్రమం చేయగలమనే నమ్మకంతో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు మిథున్ రెడ్డికి, గురుమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. తమ కుటుంబానికి మెండుగా సర్వేపల్లి ప్రజల అభిమానం, ప్రేమ ఉందని గమనించాలన్నారు. ప్రజలు చేసిన ఈ నిరసన కార్యక్రమం ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ప్రభుత్వ పెద్దలు ఇకనైనా ఇటువంటి చర్యలకు స్వస్తి పలికి ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని కోరుతున్నామన్నారు. మాకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సర్వేపల్లి ప్రజలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుంచి మెగా డీఎస్సీ




*(మొదటి పేజీ తరువాయి)*

చేసినట్లు చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులను పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని డీఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. పరీక్షలు పూర్తిగా కంప్యూటర్‌పై ఆన్‌లైన్‌లో జరుగుతున్నందున పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. విద్య, పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యుత్‌శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలను అమనుతించరని చెప్పారు. నిర్దిష్ట సమయానికి కంటే 90 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రంలోనికి అభ్యర్థులను అనుమతిస్తామని, విద్యార్థులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

**అభ్యర్థుల సందేహాలకు హెల్ప్ డెస్క్ నెంబర్లు ఏర్పాటు :**

డీఎస్సీ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలుంటే 6281704160, 8121947387, 8125046997, 9398810958, 7995649286, 7995789286, 9963069286, 7013837359 నెంబర్లలో సంప్రదించాలని ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ తెలిపారు. అలాగే అభ్యర్థుల హాల్‌టికెట్లలో ఏవైనా చిన్నచిన్న తప్పులుంటే సరిచేసేలా పరీక్షా కేంద్రాల వద్ద చర్యలు చేపట్టినట్లు చెప్పారు. హాల్‌టికెట్లలో ఫోటోలు లేనివారు రెండు పాస్ ఫోటోలు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులందరూ హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఉదయభాస్కర్‌రావు, డీఈవో బాలాజీ రావు, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, కావలి, నెల్లూరు ఆర్డీవోలు వంశీకృష్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు జగన్ బ్రాండ్ అంబాసిడర్



*(మొదటి పేజీ తరువాయి)*

ప్రజలకు సుపరిపాలన అందిస్తుంటే దాన్ని వెన్నుపోటు అంటావా.. అంటూ అయన ప్రశ్నించారు. జన్మనిచ్చిన తల్లికి, తోడ బుట్టిన చెల్లికి వెన్నుపోటు పొడిచిన నీచుడు జగన్ అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వెన్నుపోటు దినానికి పిలుపునిచ్చిన జగన్.. వెళ్లి బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చుకున్నాడని ఏద్దేవా చేశారు. వైఎస్ వివేకానందా రెడ్డిని గొడ్డలి పోటు పొడిచింది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి అరుణ్ కుమార్, వైఎస్ ఆత్మ కేవీపీ, సూరీడులను వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. ఆస్తి కోసం షర్మిలను ఇంటి నుంచి గేంటేసి.. వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైస్సార్సీపీ పనికిమాలిన పార్టీగా కోటంరెడ్డి అభివర్ణించారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని కోటంరెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డికి సిగ్గు లేకుండా స్టేట్‌మెంట్స్ ఇస్తే.. వాటిని వైస్సార్సీపీ నేతలు మూర్ఖులులాగా ఫాలో అవుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌ను అభిమానించే నేతలు ఒక్కరైనా వైసీపీలో ఉన్నారా.. అని అయన ప్రశ్నించారు. వారందరిని జగన్ వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. రౌడీ షీటర్స్‌ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్‌ని రౌడీషీటర్ అనాలా ? శాడిస్ట్ ? అనాలా అని ప్రశ్నించారు. జిల్లాలో ఉండే వైస్సార్సీపీ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మామిడాల మధు, పిట్టి సత్యనగేశ్వర రావు, కువ్వరపు బాలాజీ, తంబి సుజన్ కుమార్, అంచురు శ్రీనివాసులు నాయుడు, సుభాన్ బాషా, పీరిగల నవీన్, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంమే లక్ష్యం

## డీఎం అండ్ హెచ్ఓ సుజాత వెల్లడి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థిమ్‌ను 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంపై' 'బీట్ ప్లాస్టిక్ పోల్యూషన్' అనే ప్రచారంతో ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడంపైనే దృష్టి పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడేందుకు, సంరక్షించేందుకు ప్రతిఒక్కరి బాధ్యతను గుర్తు చేస్తూ ఏటా జూన్ 5న జరుపుకునేదే ప్రపంచ పర్యావరణ దినోత్సవం అన్నారు. కాలుష్యం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ముఖ్యంగా కలుషిత మైన గాలి పీల్చడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు, చర్మ వ్యాధులు వస్తాయన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం ప్రపంచంలో 90శాతం జనాభా పీల్చే గాలి కాలుష్యం అయిందన్నారు. దీంట్లో ప్రాణాంతక వాయువులు, ఇతర కణాలు ఉంటాయని. ఇవి మన లంగ్స్‌కు చాలా డేంజర్. ఎప్పుడైనా కాలుష్యమైన గాలిని పీలిస్తే మనకు శ్వాస సంబంధిత వ్యాధులు వస్తాయని చెప్పారు. ఈ డేంజర్ కణాలు ఇబ్బందులకు గురిచేస్తాయని వివరించారు. దీంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు వస్తాయని చెప్పారు. దగ్గు, ముక్కు కారడం, అస్మ, ఛాతినొప్పి కూడా వస్తుంది. రానురాను ఆరోగ్య పరిస్థితి మరింత దారుణంగా మారిపోతుందని చెప్పారు. ఇది గుండె, మెదడు, చర్మం ఇతర ముఖ్యమైన భాగాలపై ప్రభావం పడుతుందపర్యావరణ రక్షణకై తమ వంతు కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీమీయాలజిస్ట్ డాక్టర్ భాస్కర్, జిల్లా మలేరియా అధికారి హుస్సేన్ అమ్మ, డెమో కె.కనకరత్నం, ఏవో నిశాంత్ రెడ్డి, ఆఫీస్ సూపర్డెంట్ రషీద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ నిరసన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మోడీ ట్రంప్‌కు సరెండర్ బీజేపీ ది బానిస మనస్తత్వమని కాంగ్రెస్ యువరాజు రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. నెల్లూరు మూలపేటలో బీజేపీ నేత మిడతల రమేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాహుల్ గాంధీ పాక్ కోసం మాట్లాడుతున్నారా! భారత్ కోసం మాట్లాడుతున్నారా! ప్రజలకు అర్థం కాక అయోమయంలో ఉన్నారని బిజెపి నేత మిడతల రమేష్ అన్నారు. బ్రిటిష్ వారితో కాంగ్రెస్ వాళ్లు సింహాలు లాగా పోరాడారని రాహుల్ అంటున్నారు. బ్రిటిష్ వారికి సరెండరవ్వబట్టే దేశాన్నీ ముక్కలు చేసి స్వాతంత్రం తీసుకువచ్చారు. ముస్లిం లీగ్‌కు మోకరిల్లబట్టే మతం ఆధారంగా దేశం విడిపోయింది. ఇది సింహాల పోరాట ఫలితమో! గ్రామ సింహాల పోరాటమో! ఇప్పుడిప్పుడే ప్రజలకు అర్థం అవుతోంది. 1972లో సిమ్లా ఒప్పందంలో కాంగ్రెస్ పాక్‌కు మోకరిల్ల బట్టే భారత్ స్వాధీనం చేసుకున్న 13వేల కిలోమీటర్ల భూమి తిరిగి పాకిస్తాన్‌కు అప్పగించడం జరిగింది. కాంగ్రెస్ రగిలించిన ఏర్పాటు వాదం వలన పాక్ ఉగ్రవాదుల చేతిలో 20వేల మంది భారత పౌరులు మరణించారు. కాంగ్రెస్ పాలకులు చూస్తూ ఉండిపోయారూ ఇది సినిమాల పోరాటమా అని రమేష్ ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. భారత రాఫెల్ యుద్ధ విమానాలను మన పాకిస్తాన్ కూల్చేసిందని ఉపన్యసించారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని భారత ప్రభుత్వం చెబుతుంటే, మోడీ సరెండర్ అని దేశ పరువును రాహుల్‌గాంధీ బజారుకీరుస్తున్నాడని రమేష్ అన్నారు. కార్యక్రమంలో పద్మ, నాగేంద్ర సింగ్, చంద్ర, ఏవి సుబ్బయ్య, గండవరం విజయ, కే.శివకుమార్, టి.శ్రీనివాసులు, పి.రామకృష్ణ, ప్రభాకర్, కావటి శిరీష. సునీల్ రెడ్డి, సుబ్బారెడ్డి లక్ష్మణరావు, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 2025 సంవత్సరం 10వ తరగతిలో 500 మార్కులు పొందిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమం జూన్ 11 బుధవారం నాడు నెల్లూరు నగరంలోని మైపాడు రోడ్డు నందుగల డీజీపీ కళ్యాణ మండపంలో కార్యక్రమం జరుగును. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా గురువారం కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం కోవూరు గ్రామంలో గల పద్మశాలీ కుటుంబాలను కలిసి కరపత్రాలు అందజేశారు. అలాగే ఇనమడుగు గ్రామంలో గల పద్మశాలి సంఘ ప్రతినిధి మంచి మనసున్న దాత చింతలపూడి పెంచలయ్య గారిని కలిసి కరపత్రాలు ఇచ్చి ఆహ్వానం పలికి అలాగే గ్రామంలో ఉండే అన్ని పద్మశాలి కుటుంబాలకు కరపత్రాలు ఇచ్చి కార్యక్రమానికి తీసుకురావాల్సినదిగా కోరిన జిల్లా పద్మశాలి సంఘం నేతలు జమ్మి పాలెం గ్రామంలో గల పద్మశాలి ప్రతినిధి అందర్నీ అభిమానంగా పలకరించే బోళ శంకరుడు గుత్తి కొండ వెంకయ్య గారిని కలిసి ఆయన ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి అన్ని కుటుంబాలను కూడా కరపత్రాలు ద్వారా సమాచారమిచ్చి ఆహ్వానం పలకమని చెప్పడం జరిగింది. తప్పకుండా ప్రతి ఒక్కరినీ కార్యక్రమానికి తీసుకొస్తానని తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గం జనార్దన్ రెడ్డి కాలనీలో గల పద్మశాలి ప్రతినిధులను కలిసాము. అక్కడ ప్రతినిధులు ఆకురాతి సుధాకరని, జంజం రామ్మోహన్‌ని ఇళ్ల వద్దకెళ్లి ఆహ్వానం పలికాము ప్రతి పద్మశాలి కుటుంబానికి తెలియజేసి కార్యక్రమానికి తీసుకురావాలని తెలిపారు. అందరిని కలుపుకొని తీసుకొస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా పద్మశాలి ప్రతిభా పురస్కారాల కన్వీనర్ బుధవరపు బాలాజీ కో కన్వీనర్లు సోమగోపాల్, జానపాటి రామసుబ్బయ్య పాల్గొన్నారు.

## నేడు మెగా కంటి పొరచికిత్స శిబిరం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో ఉన్న వైఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల ఆరవ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహింపబడుతుందని నిర్వాహకులు వై.రఘురామిరెడ్డి ఎం.తిరుపాల్రెడ్డి పి.వెంగయ్యలు తెలిపారు శేగు వెంకటేశ్వర్లు ధనలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం శేగు సుబ్బారావు నిర్మలాదేవిలు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారిచే సంయుక్తంగా నిర్వహించే ఉచిత కంటి పొర చికిత్స శిబిరానికి వింజమూరు పరిసర గ్రామాల ప్రజలు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. కంటి శుక్లం ఉన్నవారికి మాత్రమే కంటిపొర ఆపరేషన్ చేయబడుతుందని వారు తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని తెలిపారు. ఆపరేషన్కు వచ్చినవారికి లెన్స్, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని ఇతర వ్యాధులు ఉన్నవారు గతంలో వాడే మందులను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఆపరేషన్ జరిగిన రెండు గంటల లోపుగా ఇంటికి వెళ్లవచ్చు అని తెలిపారు. ఆపరేషన్లకు వచ్చేవారు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. శేగు సతీష్ కుమార్ నాగ శశికళ ఆదిత్య విక్రంల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతుందని వారు తెలిపారు.

## కంకర క్వారీకి లీజుకు ఇవ్వద్దు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తమ గ్రామ సమీపంలో ఉన్న కొండను కంకర క్వారీకి లీజుకు ఇవ్వద్దని గురువారం మండలంలోని తిరుమలాపురం గ్రామస్తులు పలువురు తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 178 సర్వేనెంబర్లోని 123.50 ఎకరాల కొండపోరంబోకు భూమిని ప్రభుత్వం. ఇతరులకు కంకర క్వారీ తవ్వకానికి లీజుకు ఇచ్చేందుకు గ్రామంలో ఏ1 నోటీసును జారీ చేసిందన్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఈ కొండను కంకర క్వారీకి లీజుకు ఇస్తే తామంతా గ్రామం విడిచి వెళ్లాల్సి వస్తుందన్నారు. కొండకు దగ్గరగా నివాసాలు సైతం ఉండడంతో ప్రమాదాలు సంభవించే అవకాశముందన్నారు. అధికారులు స్పందించి. లీజు ప్రక్రియను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ముగిసిన అంకాలమ్మ తిరునాళ్ల వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం గుండేమడగలలో చేసియున్న శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాళ్ల మహోత్స వాలు ఒకటవ తేదీ మొదలై ఐదవ తేదీతో ముగిశాయి. అంకాలమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు యజ్ఞాలు తదితరాలుగా జరిపించీ చివరి రోజున బండ్ల ఊరేగింపు జరిపారు. గురువారం రాయపరెడ్డి రమణారెడ్డి ఏలేశం భాస్కర్ రెడ్డి కొమ్మిరెడ్డికృష్ణారెడ్డి ఏలేషం నరోత్తమ రెడ్డి కోమ్మిరెడ్డి శ్రావణ్‌రెడ్డిల ఆధ్వర్యంలో అంకమ్మతల్లి బండికట్టి శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి ఆలయం నుండి అంకాలమ్మ గుడి వరకు తప్పెట్లు తాళాలతో భక్తుల కోలాహలంతో బండి ముందుకు కదిలింది అమ్మవారి బండిని రంగురంగుల వస్త్రాలతో అలంకరించి చూపర్లను ఆకట్టుకునే విధంగా తయారు చేశారు భక్తుల సంతోషంతో కేరింతలు కొడుతూ బండి వెంట జై అంకాలమ్మ తల్లి అంటూ బయలుదేరి వెళ్లారు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించుకొని తీర్థప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.

## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నకైలాసం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇందుకూరుపేట మండలం కొత్తూరులోని పీఎంఏవై ఎన్టీఆర్ హౌసింగ్ కాలనిలో మొక్కలు నాటే కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసులు, అతిపాటి శరత్, నెల్లూరు వెంకటశేషయ్య, తువ్వర రాంబాబు, మేనాటి చంద్ర, శివ, దొంతాల మహేష్‌లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎన్ఎంయూఏ నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎంయూఏ చేపడుతున్న నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికులపై పని వత్తిడి తగ్గించాలని, సిక్ లీవ్లకు జీతాలు ఇవ్వాలని, కార్మికులపై పక్షపాత వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, శంకర్, నాగరాజు, విశ్వనాథ్, పణికుమార్, రాజశేఖర్, సుజాత, శ్రీను, రామాంజనేయులు, జ్యోతి, మాధవి, ఆర్ఎస్ రెడ్డి, సిద్ధయ్య, ఖాసింబీ, కోటేశ్వరరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా వింజమూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో వనం-మనం మహోత్సవం కార్యక్రమం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో వింజమూరు మండల నాయకత్వం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను రోడ్డుకు ఇరువైపులా నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, ప్రజలలో అవగాహన పెంచాలని, కూటమి ప్రభుత్వ పిలుపుతో ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ భూతాన్ని ను తరిమివేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వాతావరణ సమతుల్యం లోపించడంతో భూగోళం వేడెక్కుతుందని నేను తగ్గించేందుకు ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. ప్రకృతి సహకరించని ఎడల జీవరాశికి ముప్పు ఏర్పడుతుందన్నారు అంతేకాకుండా ఓజోన్ పొర కూడా దెబ్బతిని అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను పెంచి పోషించాలన్నారు. అందులో భాగంగానే అమ్మ పేరున ఒక మొక్క అనే నినాదంతో ఉపాధి శ్రామికులచే ఒక్కొక్కరు ఒక మొక్కను నాటారు వాటిని వైద్యశాల సిబ్బంది లేదా ఇతర స్వచ్ఛంద సంస్థలైన చక్కగా కాపాడినట్లయితే ప్రకృతి ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి సిహెచ్ సిడిడిఓ కార్తీక్ టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచ్ నల్లగొండ సృజన టిడిపి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, హాస్పిటల్ కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాసులు నాయుడు, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, టిడిపి నాయకులు ఆనంగి రమణయ్య, టిడిపి సీనియర్ నాయకులు దాట్ల కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, మండల జనసేన అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, గూడూరు రామచంద్రయ్య, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, గురజాల వాసు నాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీను, జానాపురం కృష్ణ, తదితరులు ఉన్నారు.

# పర్యావరన పరిరక్షణ అందరి భాద్యత




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అని మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల డీన్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలు ష్యాన్ని అంతం చేయటంలో భాగంగా కళాశాలలో ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు వస్తున్నాయని వాటిని వినియోగించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. వియత్నాం దేశంలో అరటి గుజ్జుతో ప్లేట్లు తయారు చేస్తున్నారని, యూరప్‌లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేస్తున్న విధానాలను వివరించారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వ చేయడం, ప్యాకింగ్ చేయడం అనారోగ్యాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేయడం సాధ్యపడుతుందని చెప్పారు. పౌరులు సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం సైతం ప్లాస్టిక్ రీసైకిల్ చేసే యూనిట్లను నిర్వహించే వారికి ప్రత్యేక రాయితీలను కల్పిస్తోందని అన్నారు. ప్రజల వైఖరి, ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతరం మార్పుకు మూలకంగా మారాల్సిన అవసరాన్ని వివరించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణానికి ఎదురవుతున్న సమస్యలను వివరించారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణహిత జీవనం సాగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. 'సేవ్ ఎన్విరాన్మెంట్- బ్యాన్ ప్లాస్టిక్' అని నినదించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ.. ప్రతి సంవత్సరం జూన్ 05న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటారని, చెట్లు, మొక్కల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని చెట్లు, మొక్కలు లేకుండా జీవుల మనుగడ అసాధ్యం. అయితే చెట్లు, మొక్కలు పర్యావరణం, ప్రకృతి పరంగానే కాకుండా సైన్స్, జ్యోతిష్య పరంగా కూడా ముఖ్యమైనవిగా పరిగణించబడు తుందని వివరించారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సునీత, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ కిషన్ డాక్టర్ శోభ డాక్టర్ అశోక్ డాక్టర్ సురేష్ తేజ బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల్లో వెలసిల్లుతున్న ఆధ్యాత్మిక భావన

- నూతన ఆలయ నిర్మాణం
- విగ్రహ ప్రతిష్ఠాపన ప్రారంభం నేడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీలోని జిబి కేఆర్ ఎస్టి కాలనీవాసుల్లో ఆధ్యాత్మిక భావన వెలసిల్లుతుంది కాలనీలో నూతనంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణము పూర్తిచేసుకుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి సిద్ధమైంది కాలనీవాసుల్లో తమ జీవన ప్రయాణంలో ఆధ్యాత్మిక చింతన పెరిగే విధంగా వారి మానసిక పరివర్తన కలిగేలా ఆలయ నిర్మాణం జరుగుతుంది. నిద్ర లేచింది మొదలు నిద్రపోయేంతవరకు కష్టపడి పని చేసే కష్ట జీవులు ఉన్నాయి. కాలనీ ఒకింతసేపు ఆధ్యాత్మికతతో సేదతీరేందుకు ఆలయ నిర్మాణం జరిగింది. ఆ దేవుని ఎదుట ఒకంతసేపు సేద తీరినట్లయితే మానసిక ప్రశాంతత ఏర్పడి జీవితములోని ఒడిదుడుకులను తట్టుకునేందుకు శక్తిని పొందే అవకాశం ఉంటుంది. భగవంతుని సేవా భాగ్యంతో జీవితంలోని కష్టాలు దూరమై సుఖవంతమైన జీవనాన్ని గడిపే విధంగా కాలనీవాసులకు ఆ భగవంతుని ఆశీస్సులు అందజేయాలనే ఉద్దేశంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారు. గడచిన ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆలయ నిర్మాణం చేపట్టారు. దీనికి మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మాణం జరిగే విధంగా ఎంతో కృషి చేశారు. ఆయన కృషి వల్ల ఈ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం ప్రారంభం కానుంది. మూడు రోజులుగా జరిగే ఈ కార్యక్రమంలో అభిషేకములు పూజలు ఆవాసములు హోమములు అన్ని జరిపించి మూడవ రోజు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగనుంది దీంతో కాలనీవాసులకు మహాభాగ్యం కలుగునుంది. సేవా కార్యక్రమాలలో భాగంగా రాజారావు ఆలయ నిర్మాణం చేపట్టడం ఆయన పూర్వజన్మ సుకృతమని కాలనీవాసులో ఆయనకు కృతజ్ఞతా భావనలు తెలియజేస్తున్నారు.

## ఫరూక్‌ని కలిసిన ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం మాజీ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ని నంద్యాలలో వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఇరువురు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలని ఆలోచనతో ఇరువురు కొంతసేపు చర్చించుకోవడం జరిగింది.

## వీఎస్‌యూలో పచ్చదన దిశగా కదలిక



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడేలా పరిశోధనలు జరగాలి. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం పచ్చదనంతో నిండి ఉండాలని ఆశిస్తున్నాను. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద, గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటాలి. పక్షులకు ఉపయోగపడే పండ్ల మొక్కలను కూడా నాటాలని' పిలుపునిచ్చారు. సామాన్య ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.కె.సునీత, ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్.విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఉదయ్ శంకర్ అల్లం, డా. మధుమతి, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్, జీపీఎస్ ప్రత్యేక అదాలత్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పింఛను, జీపీఎస్ ప్రత్యేక అదాలత్ కార్యక్రమం గురువారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ, డిఏజి డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ పి కిషోర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 25 పింఛను ఆదేశాలు, 10 జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) అనుమతులు విడుదలయ్యాయని తెలిపారు. ఇవి పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ సరేళ్ల మాట్లాడుతూ.. ఉద్యోగులు వారి పింఛను, ఇతర హక్కుల ప్రయోజనాలను సులభంగా పొందేలా ఈ కార్యాలయం ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తుందని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన కిషోర్ రెడ్డి ఈ ప్రాంతం వెనుకబడినదైనా ప్రత్యేక అదాలత్ కోసం ఇదే ప్రదేశాన్ని ఎంచుకోవడం అభినందనీయం అని పింఛన్‌దారులు అభిప్రాయపడ్డారు. ఇదే ప్రాంతంలో పుట్టి పెరిగిన, చదువుకున్న వ్యక్తిగా ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరుకావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పింఛన్ దారులకు ఉన్న సమస్యలను సందేహాలను నివృత్తి చేశారు. నూతనంగా పింఛన్లకు ఎంపికైన లబ్ధిదారులకు పెన్షన్ విధులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటిఓ గంగాధర్ స్థానిక ఎస్‌టిఓ దయాకర్ పించిన్దారులు కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పట్టణంలో టీడీపీ కక్షపూరితమై పరిపాలన

**● పట్టణంలో కక్షపూరితమై పరిపాలన ● ఎమ్మెల్యే కావ్యపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం వైసీపీ కావలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎమ్మెల్యేగా సంవత్సరం రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో తను ప్రదర్శించిన పైలాన్ విధ్వంసంపై ప్రజలకు, మేధావులకు, ప్రజాసంఘాలను, డాక్టర్స్‌ను ఒక వేదిక ఏర్పాటు చేసి స్క్రీన్ మీద పైలాన్ ధ్వంసం విషయాన్ని వివరించడం అక్కడ వారి అందరిని కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. కావలి నియోజకవర్గంలోని ప్రజలు మేధావులు అందరూ ఈ సమావేశానికి హాజరైతే నియోజకవర్గంలో సంవత్సరంలో చేసిన అభివృద్ధి పనులను గూర్చి వివరించడం లేక వచ్చే సంవత్సరంలో ఈ అభివృద్ధి పనులకు ప్రజలకు ఉపయోగకరంగా ఉండేవిధంగా చేస్తానని చెప్పడం జరుగుతుందని ప్రజలు భావించినప్పటికీ అక్కడ ఇటువంటి ప్రచారం ఏమి లేకపోవడంతో ప్రజలు కొంత అసృప్తికి గురయ్యారని, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాగే పైలాన్ కు సంబంధించిన పూర్తి విషయం కేంద్ర ప్రభుత్వని సంబంధించినది అప్పుడు ఎన్ని నిధులు మంచూరయ్యాయి ఎంత ఖర్చు పెట్టారు, నిధులు మీద సీబీ సీఐడీ ఎంక్వయిరీ వెస్తే విషయాలు వారే తెలుస్తారు కదా.. ఎన్ని నిధులు ఖర్చు పెట్టారు అనేది తెలుస్తుందని వివరించారు. అలాగే కావలి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా అయిన దగ్గర నుంచి వైసీపీ ఇల్లు పార్టీకి బలంగా ఉన్న నాయకులు కార్యకర్తలపై పగ సాధించే విధంగా కక్షపూరితమైన స్వభావం కలిగి పరిపాలన సాగిస్తున్నారని, అందుకు ఉదాహరణ కావలి పట్టణంలో నటరాజ అనే యువకుడు డాన్స్ మాస్టర్ అని వైసీపీకి బాగా సపోర్టుగా ఉండి వైసిపి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే వ్యక్తిని పట్టుకొని దారుణంగా కొట్టడం హింసించడం, అలాగే ఆర్కే డాబా యజమాని ఆర్కే కృష్ణారెడ్డిని తను ఎన్నికలకు ముందు తన మీద దుష్ప్రచారం జరిగించారని ఉద్దేశంతో తనను ఘోరంగా పొట్టి తన జీవన ఉపాధి అయిన డాబా హొటలను ఖాళీ చేయించడం ఆ హొటల్లోనే వేరే వారికి వ్యాపారం పెట్టించి తనే ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టడం.. అలాగే తెలుగుదేశం పార్టీ సపోర్టరుగా ఉండి వైసీపీలో చేరిన పుల్లారెడ్డి నగర్‌కు చెందిన వెంకారెడ్డి అనే వ్యక్తి ఇంటిని జెసిబి లతో కూల్చడం ఇలాంటి ఎన్నో కక్షపూరితమైన కార్యక్రమాలు చేయడమా.. మీరు కాపు కాసేది. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి వైసిపి ప్రభుత్వంలో మంజూరు ఐనా పనులు ఇప్పుడు మీరు వాటిని చేయిస్తున్నారు. అలాగే తుమ్మలపెంట రోడ్డును జనవరి ఒకటో తేదీన తుమ్మలపెంట రోడ్డును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తానన్న మాట ఇప్పుడు ఏమైందండీ అని ప్రశ్నించారు. అలాగే ట్రంకు రోడ్డు విస్తరణ కార్యక్రమంలో కూడా రాబోవు తరం వారికి ఎంతో ఇబ్బందికరంగా రోడ్డు పనులు జరుగుతుంటే మీరు చూస్తూ ఊరుకున్నారా.. ఎందుకని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీకి మూలస్తంభాలుగా అది నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలపై నాయకులపై కార్యకర్తలపై మీరు పగ సాధిస్తున్నారు. ఇదేనా మీరు పరిపాలించే పరిపాలన, కావలి కాపు కాస్త.. కావలిని కాపు కాస్త.. అని చెప్పుకుంటూ క్యాష్షో, బ్రేక్ డాన్స్, రికార్డ్ డాన్స్ లు నిర్వహించడం నిజం కాదా.. అవి సోషల్ మీడియాలో రావడం నిజం కాదా.. అని వ్యక్తిగా ప్రశ్నించారు. ఈరోజు మీరు కూడా మొన్నటిదాకా వైసీపీలో ఉండి తెలుగుదేశానికి టికెట్ తెచ్చుకొని గెలుపొందడం మీరు కూడా వైసిపి వ్యక్తి కాదా.. మూడు వందల కోట్ల పైన షిప్పింగ్ ఆర్బర్ కాంట్రాక్ట్ ఇప్పించింది మాజీ ఎమ్మెల్యే మైన రామిరెడ్డిని అను నేను కాదా.. ఇలాంటి అరాచక పాలన ప్రజలకు తెలియచేసేందుకే ఈ పాత్రికేయుల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాకుండా కావలి జనతాపెట్లో రోడ్డుకి ఇరువైపులా మార్జిన్ వ్యాపారస్తుల దగ్గర 1,80,000 డబ్బులు డిపాజిట్ కట్టించుకొని వారికి నెలనెలా 5000 రూపాయలు అద్దె చెల్లించే విధంగా చే ప్రాతిపదిక పైన అక్కడ వ్యాపార సముదాయాలు నిర్మించడం ఎంతవరకు సమంజసం. పేదవాడు మినిమం కొంత డబ్బులు మాత్రమే చెల్లించగలరని స్తోమతకు మించి డబ్బులు చెల్లించ విధంగా ఆ వ్యాపారస్తుడు లేడని ఎంతో బాధపడుతున్నారని, పేద ప్రజల పొట్ట కొట్టకూడదని ఏకక్షలు, కార్పన్యాలు లేకుండా సవ్యంగా పరిపాలన సాగించాలే గాని, మీరు అమాయకులైన కొంతమంది విలేకరులను కక్షపూరితంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం. ఇంకా కావలిలో జరుగుచున్న అరాచకాలపై రెండో ఎపిసోడ్లో వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని అలాగే, ఎమ్మెల్యేగా అధికారంలోకి రాగానే 123 ఎకరాలు ఆక్రమించుకున్నారని, నాపై బురద చల్లడం ఎంతవరకు సమంజసం ఈరోజు ఆ రియల్ ఎస్టేట్ ప్రలోభాలకు గురిచేసి భయపెట్టి ఎవరి వశం చేసుకున్నారు. నిజంగా 123 ఎకరాలు మాజీ ఎమ్మెల్యే అని నేను ఆక్రమించి ఉంటే చర్చకు సిద్ధం. ఎప్పుడైనా ఎక్కడైనా అని ప్రతాప్ రెడ్డి ఈ సమావేశంలో సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్స్, నాయకులు, బోగోలు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమంలా మొక్కల పెంపకం

**సర్వేపల్లిలో 1.25 లక్షల మొక్కల నాటేందుకు సన్నాహాలు**



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి నియోజకవర్గంలో పచ్చదనం కోసం ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో భావితరాల భద్రత కోసం మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలి' అని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ప్రతి మండలంలో 25 వేల మొక్కలు చొప్పున, మొత్తం 1.25 లక్షల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి సచివాలయ ఉద్యోగి, అన్ని శాఖల ఉద్యోగులు కనీసం నాలుగు మొక్కల దత్తత తీసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ చార్జీలు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. 'స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం.. ప్లాస్టిక్ పెనుభూతాన్ని తరిమేద్దాం.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం' అనే నినాదంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరణ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలం, తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసాదేవి అమ్మవారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ చల్లా తిరుపతయ్య గురువారం తూర్పు రొంపిదొడ్ల గ్రామంలోని మానసాదేవి అమ్మవారి ఆలయంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆలయ ధర్మకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తుల పాలిట కొంగు బంగారంగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు తెచ్చుకున్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనము, నవగ్రహ మండపారాధన, మూలవిరాట్లకు ఉత్సవ విగ్రహాలకు నవగ్రహ విగ్రహములకు మహా స్నానము పంచామృత అభిషేకము, మహా నివేదన తీర్థప్రసాదాలు సాయంత్రం 5 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణము కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 21వ తేదీ శనివారం గణపతి నవగ్రహ శ్రీ సూక్తా సర్వశుక్త సాహితీ మానసా దేవి హొమం చండీ హొమము మహానవేదనం తీర్థప్రసాదాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాలకు అశ్వత్థ నారాయణ కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు గ్రామ ఉత్సవం నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా 22వ తేదీ ఆదివారం వాల్మీక పూజ, సహస్రనామార్చనతో కుంకుమ పూజ, పొంగళ్ళు, మహా నివేదన, తీర్థప్రసాదాలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. కనుక చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవంలో చైర్ పర్సన్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నాగమాంబాపురం గ్రామంలో వైభవంగా జరుగుతున్న శ్రీచెన్నకేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో బుచ్చిరెడ్డిపాలెం చైర్ పర్సన్ సుప్రజ మురళి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మానసిక ప్రశాంతతకు ప్రతి మనిషి ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలన్నారు. నాగమాంబాపురం వాసులపై శ్రీచెన్నకేశవ స్వామి వారు కరుణా కటాక్షాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ దైవ కార్యక్రమానికి ఆహ్వానించిన అశోక్ దంపతులకు చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం గండ్లవేడులో న్యాయ వాది, వైసిపి జిల్లా లీగల్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నందా ఓబులేశు బావమరిది వివాహానికి గురువారం స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. వధూవరులైన కామాక్షయ్య-అంజనీదేవి దంపతులను విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు సుధాకర్‌రెడ్డి, పాలేటి వెంగళరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యసాధకులు.. కోటంరెడ్డి సోదరులు

- రూరల్ నియోజక వర్గం అభివృద్ధికి అహర్నిశలూ కృషి
- 25వ డివిజన్ టిడిపి నూతన అధ్యక్షుడు బి.ఆదిశేషుయాదవ్





**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** అధికారంలో ఉన్నా.. ప్రతి పక్షంలో ఉన్నా.. రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకునేందుకు అనుక్షణం పరితపించే స్వచ్ఛమైన, నిస్వార్థమైన మనస్థత్వం కలిగిన అభివృద్ధి ప్రధాతలు, ప్రజల ఇంటి బిడ్డలుగా కనీవినీ ఎరుగని రీతిలో విశ్వాసాన్ని చూరగొన్న డైనమిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి. ఆయన సోదరులు, టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు కార్యసాధకులుగా చరిత్ర సృష్టించారని ప్రముఖ విద్యావేత్త, సీనియర్ టిడిపి నాయకుడు. 25వ డివిజన్ టిడిపి నూతన అధ్యక్షుడు బోనబోయిన ఆది శేషుయాదవ్ కొనియాడారు. గురువారం కోటంరెడ్డి బ్రదర్స్ను మర్యాదపూర్వకంగా కలిసి వినమ్రతతో శాలువాలు కప్పి సత్కరించి వారిపై తనకున్న ప్రత్యేక గౌరవ అభిమానాలను చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగంతోపాటు సుదీర్ఘ రాజకీయ అనుభవం. 25వ డివిజన్ స్థానిక కార్యకర్తలు, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన తన నిజాయితీని గుర్తించి ఎంతో నమ్మకంతో 25వ డివిజన్ టిడిపి అధ్యక్షుడిగా నియమించినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. విశేష ప్రజాధరణతో వరుసగా మూడు పర్యాయాలు అఖండ మెజారిటీతో విజయం సాధించిన డైనమిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్న గుండె చప్పుడుగా ఆయన మనసెరిగి నడుచుకునే టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్రెడ్డిలను నమ్ముకున్న ప్రజలు, కార్యకర్తలు, అభిమానులను అక్కున చేర్చుకొని కాపాడుకొవడంలోనూ, ముఖ్యంగా నమ్మి వెంట నడిచిన కార్యకర్తలకు తగిన గుర్తింపుతో పదవులిచ్చి భవిష్యత్ గమ్యం వైపు నడిపించడంలో కోటంరెడ్డి సోదరులకు వారికి వారే సాటి అని, ఇంకెవరూ చాటి లేరన్నారు. రాజకీయ భవిష్యత్తు ఇచ్చి మూడు దఫాలుగా ఇంటి బిడ్డగా ఆదరించి అసెంబ్లీకి పంపిన నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నిలబడిన కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి గత వైసీపి ప్రభుత్వం అనుసరించిన వివక్షపూరిత విధానాలను వ్యతిరె కించి పోరాడారని, నమ్ముకున్న కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకోసం ఎన్నో రకాల అవమానాలు, వేదింపులు, అసమానతలు, ఆటుపోట్లు, ఇబ్బందులను భరిస్తూ 16 నెలల ముందుగానే తన ఎమ్మెల్యే పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న నిస్వార్థ ప్రజా నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి నాయకత్వంలో పని చేయడం గర్వకారణంగా ఉందన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వీరవిధేయుడుగా ఉంటూ పార్టీలకతీతంగా అన్నివర్గాల ప్రజలతో మమేకమవుతూ అందరి ఆమోదంతో 25వ డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటూ పార్టీబలోపేతానికి తనవంతు సేవలందిస్తున్నానని తెలిపారు. ఈ క్రమంలో వరుసగా మూడు పర్యాయాలు ప్రజాశీస్సులతో నెల్లూరు రూరల్ శాసన సభ్యుడిగా ఘనవిజయం సాధించిన కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి అందిస్తున్న పారదర్శక పాలనాదక్షత, పార్టీలకతీతంగా అందిస్తున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాలపై ఆకర్షితుడినైన తాను గత ఐదేళ్ల నుంచి ఆయన వెంటే నడుస్తున్నట్లు తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి. సంక్షేమాలను విస్మరించడంతో ప్రజల పక్షాన నిలిచి అధికార పార్టీనే విభేదించిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి తన పదవీ కాలం 16 మాసాల ముందే పార్టీని, ప్రజావి "స్సులతో రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన ఎమ్మెల్యే పదవిని తృణప్రాయంగా వదులుకొని బయటకు వచ్చారని, కష్టకాలంలో శ్రీధర్రెడ్డి వెన్నంటే ఉండి ఆయన అడుగుల్లో అడుగులు వేశామన్నారు. తమను నమ్ముకున్న ప్రజలు, కార్యకర్తలకు కష్టం వచ్చిందంటే నిమిషాల్లో ఇంటిముందు వాలిపోయే స్వచ్ఛమైన మనస్థత్వం కలిగిన కోటంరెడ్డి రెడ్డి సోదరులు విధేయులైన కార్యకర్తలను గుర్తించడంలో వారికి వారే సాటి -అన్నారు. నమ్ముకున్న ప్రజలు, కార్యకర్తలు, అభిమానులను అక్కున చేర్చుకొని కాపాడుకోవడంలోనూ, ముఖ్యంగా వెంటనడిచిన కార్యకర్తలకు తగిన గుర్తింపుతో పదవులిచ్చి భవిష్యత్ గమ్యం వైపు నడిపించడంలో డైనమిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి. ఆయన సోదరులు, టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్రెడ్డిలకు ఎవరూ చాటి లేరన్నారు. తనపై విశ్వాసం ఉంచి 25వ డివిజన్ టిడిపి అధ్యక్షుడిగా నియమించిన కోటంరెడ్డి సోదరులు నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అన్నివర్గాల ప్రజలు, కార్యకర్తలు, అభిమానుల సమన్వయంతో పార్టీ బలోపేతానికి శక్తివంచనలె కుండా కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి 25వ డివిజన్ టిడిపి అధ్యక్షుడిగా నియమించిన కోటంరెడ్డి సోదరులు నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అన్నివర్గాల ప్రజలు, కార్యకర్తలు, అభిమానుల సమన్వయంతో పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తామన్నారు.

# చెట్లు పెంచండి.. పర్యావరణాన్ని కాపాడండి

- పర్యావరణ పరిరక్షణ పై బుచ్చి పట్టణంలో అవగాహన ర్యాలీ
- గ్లోబల్ వార్మింగ్ నివారించాలంటే పచ్చదనం పెంచడమే ఏకైక మార్గం
- బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఇంటికో చెట్టు నాటి పర్యావరణ పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మురళి సుప్రజ మురళి కోరారు. మిషన్ హరితాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుచ్చి పట్టణంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ ర్యాలీలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డివిఎల్ఎన్ఆర్ స్కూల్ నుంచి చెన్నూరు రోడ్డు వరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆమె ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత కాపాడుకోవాలంటే చెట్లు పెంచడమే ఏకైక మార్గమన్నారు. ఇంటికో చెట్టు పెంచాలని ఆమె పట్టణవాసులకు సూచించారు. పెరుగుతున్న భూతాపాన్ని నియంత్రించే శక్తి పచ్చదనానికే ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమెస్థానిక పార్కులో చెట్లు నాటారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న చెట్టు పెంపకం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.బాలకృష్ణ, వైస్ చైర్మన్ నస్రీన్ ఖాన్, చేనేత డైరెక్టర్ తాళ్ల స్వామిలతో పాటు పట్టణ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు సమీపంలో గురువారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంపట్ల స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఇద్దరు మృతిచెందడం, 9మందికి తీవ్రగాయాలవడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదసమాచారం అందగానే మంత్రి ఆనం స్థానిక ప్రభుత్వ జిల్లావైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నంకు ఫోన్‌చేసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆదేశించారు. మృతులకు సంతాపం వ్యక్తంచేసిన మంత్రి ఆ కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# జాతీయరహదారిపై ఘోరరోడ్డు ప్రమాదం

- ఇద్దరు మృతి, 9మందికి గాయాలు
- మరో ఇద్దరి పరిస్థితి విషమం







అజీమా మృతదేహం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జాలయ్యనగరం సమీపంలోని ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ఉదయం ఒక ఆటోను కారు ఢీకొట్టడంతో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో అక్కడికక్కడే ఆటో డ్రైవర్, యజమాని డి.పుల్లారెడ్డి(45), ప్రయాణీకురాలు అజీమా(50)లు మృతిచెందగా మరో 9మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వారిని నెల్లూరుకు తరలించారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారంతా మున్సిపల్‌పరిధిలోని వెంకట్రావుపల్లికి చెందినవారు. వారు పొగాకుగ్రేడింగ్ పనులకోసం సమీపంలోని ఏఎస్‌పేట మండల తెల్లపాడుకు ఆటోలో వెళుతూ జాతీయరహదారిపై ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డువైపుకు వెళుతుండగా ఇంతలోనే మర్రిపాడునుండి నెల్లూరుకు వెళుతున్న ఒక కారు వేగంగా వచ్చి ఢీకొని రోడ్డు ప్రక్కన గుంటలో పడిపోయింది. ఆటోలో కూలీలు చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోయారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్‌వాహనం హుటాహుటిన వచ్చి గాయపడిన గౌసున్నీసా, సలీమా, రాబియాబీ, మస్తాన్‌బీ, బియాన్, గౌసున్నీసా, వరలక్ష్మిలను ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నందున నెల్లూరుకు తరలించారు. సమాచారం అందగానే స్థానిక సిఐ జి.గంగాధర్, ఎస్ఐ షేక్ జిలానీలు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. ప్రాథమిక విచారణ జరిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టంకై స్థానిక జిల్లా ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కాగా పొట్టకూటికై కూలీపనులకెళుతూ ప్రమాదానికి గురై ఇద్దరు మృతిచెందడం, మిగతా వారు హాస్పిటల్‌లో చికిత్సలు పొందుతుండగా ఆయా కుటుంబాల వారు హాస్పిటల్‌వద్దకు చేరుకొని తీవ్రంగా రోదించసాగారు. ఈసంఘటనతో వెంకట్రావుపల్లిలో విషాధఛాయలు అలుముకున్నాయి.

క్షత గాత్రులు ఆత్మకూరు హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న దృశ్యం



# అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించాలి

- పట్టెడన్నంతో ఆకలిబాధ తీరుతుంది.. ఒక్క మెతుకు కూడా వృథా చేయరాదు
- నేడు స్వర్ణదీపం ట్రస్టుకు బియ్యం, నిత్యవసరాలు అందజేత
- శక్తి పుంజుకొని శరీరానికి ఉపశమనం కలుగుతుంది
- సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరయ్య



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** సృష్టిలోని సకలచరాచర జీవరాశుల్లో భాగమైన మానవుని ఆకలి బాధను తీర్చే అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించాల్సిన అవసరం ఉందని సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. ప్రపంచంలో అన్నింటికంటే ఎక్కువగా బాధించే ఆకలిబాధ పట్టెడన్నంతో తీరుతుందని, శక్తి పుంజుకొని శరీరానికి ఉపశమనం కలుగుతుందన్నారు. పవిత్రమైన ఆహారాన్ని ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా అన్నార్తుల ఆకలి తీర్చేందుకు వినియోగించాలన్నారు. ఉదాహరణకు రూ.10పెట్టి కొనుగోలు చేసిన పానీపూరీ ప్లేట్లో నీళ్లను సైతం వదలకుండా తాగుతామని, అదేవిధంగా ఐస్క్రీమ్ తీసుకుంటే చివరకు మూత కూడా వదలకుండా నాకుతామని, అలాంటిది వివాహాది శుభకార్యాలు. పుట్టిన రోజులు, ఇతర డిన్నరు, దావత్తులకు వెళ్లి మోతాదుకు మించి ఆహారాన్ని పళ్లెంలో పెటుకొని ఎందుకు వృథా చేస్తారు.. అలా వృథా చేయడం వల్ల మన హోదా ఏమైనా పెరుగుతందా అన్న ప్రశ్నకు ఆత్మపరిశీలనతో సమాధానం చెప్పుకోల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నల శ్రమ, కష్టం, నగదు పెట్టుబడులు, కూలీల కాయకష్టం ఒక్కొక్క దాన్యపు గింజ ఆహారంగా మారడం వెనుక దాగి ఉన్నాయనే వాస్తవిక సత్యాన్ని మరువరాదన్నారు. కావాల్సిన మోతాదు వరకు ఆహారంతో ఆకలి తీర్చుకోవాలేగానీ, ఎరబ్రహ్మ స్వరూపమైన అన్నాన్ని ఎక్కడపడితే అక్కడ వృధాగా పారవేయడం మహాపాపమన్నారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ద్వారా చేపడుతున్నసామాజిక, మానవీయ, పరోపకార సేవాకార్యక్రమాల్లో భాగంగా బియ్యం, నిత్యవసర సరుకులు, అన్నదాన కార్యక్రమాల రూపంలో అనాధలు, నిరాశ్రయులు, అభాగ్యులైన వృద్ధులు. చిన్నారులు, యాచకుల ఆకలితీర్చేందుకు తొలిప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సప్తగిరి కాలనీలో ఉన్న స్వర్ణదీపం ట్రస్ట్లో ఆశ్రయం పొందుతున్న వృదులు, మానసిక, శారీరక వికలాంగులు. చిన్నారుల ఆకలితీర్చేందుకు శుక్రవారం రెండు బస్తాల కర్నూల్ మసూర బియ్యం, నిత్యవసరకులు, కూరగాయలు అందజేస్తున్నట్లు తెలిపారు.

# మానవ సేవే.. మాధవ సేవ..

- ప్రజల దాహార్తిని తీర్చేందుకే మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు
- మట్టి వినాయక స్వామి సంఘం సభ్యుల చొరవ హర్షణీయం
- మజ్జిగదాత, విశ్రాంత తహసిల్దార్ సానా శ్రీనివాసులు




**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** నేటి సమాజంలో తోటి మనుషుల అవసరాలు తెలుసుకొని ఉన్నంతలో సాయపడగలిగితే.. సాక్ష్యాత్తు మాధవునికి సేవ చేసిన పుణ్యఫలప్రాప్తితో మానవ జన్మసార్ధకత లభిస్తుందని మజ్జిగదాత, విశ్రాంత తహసిల్దార్ సానం శ్రీనివాసులు తెలిపారు. నెల్లూరు నగరంలోని సత్యనారాయణపురం సెంటర్లో లో మట్టి వినాయక స్వామి సంఘం సభ్యుల చొరవతో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రంకు తన సొంత నిధులు వెచ్చించి మజ్జిగ కొనుగోలు చేసి 600 పైచిలుకు ప్రజల దాహార్తిని తీర్చిన సానా శ్రీనివాసులు-జయశ్రీ దంపతులు మాట్లాడుతూ.. వేసవి ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని మజ్జిగ పంపిణీతో తీర్చే అదృష్ట భాగ్యం లభించడం భగవత్సంకల్పంగా భావిస్తున్నట్లు తెలిపారు. సత్యనారాయణపురం సెంటర్‌కు చెందిన మట్టి వినాయక స్వామి సంఘం సభ్యులు సత్సంకల్పంతో 30 రోజులపాటు కొనసాగిస్తున్న మజ్జిగ చలివేంద్రంకు స్థానిక వీవర్స్ కాలనీ సెంటర్‌కు చెందిన శ్రీరామ హైరర్స్ అధినేత దోనెపూడి సుబ్బయ్య-రమా దంపతులు -కాత్ పందిరి. ఇతర హైరర్స్ అందజేశారని. అదేవిధంగా ఎస్పీ ప్రథమ చికిత్సా కేంద్రం నిర్వాహకులు సిహెచ్ వెంకట శేషయ్య-సుహాసిని దంపతులు స్వచ్ఛమైన శుద్ధిజలాలు (కూలింగ్ వాటర్) అందజేస్తుండటం శుభపరినామణామమన్నారు. తన 32 ఏళ్ల సుదీర్ఘకాల ఉద్యోగ ప్రయాణంలో సమస్యలతో సతమతమవుతున్న ఎందరో బాధితులకు వ్యక్తిగతంగా తనవంతు సహకారంతో చేయూతనందించానన్నారు. భగవంతుని సృష్టితో పురుడుపోసుకున్న మానవుల పాప... పుణ్యాల చిట్టా పైలోకంలో ఉంటుందని.. పుట్టినప్పటి నుంచి తుది శ్వాస విడిచే వరకు ఆయుష్షు కాలంలో మనం చేసే పుణ్య.. పాపకార్యాల తాలూకు లెక్కలు చిట్టాలో నమోదు చేయబడుతాయన్నారు. మానవ జన్మకు ఉన్న అర్థం.. సమార్థాలనుగ్రహించి సామాజిక, మానవీయ, పరోపకోణాల్లో చేపట్టే పుణ్యకార్యాల ద్వారా బాధితులను ఆదుకోవడం కనీస ధర్మంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఆపద, ఆకలి, దప్పులతో అలమటిస్తున్న ఒక్కరిని తగిన చేయూతతో ఆదుకొని ఉపశమనం కలిగించినట్లయితే 1000 గర్భగుడులలో దీపం వెలిగించిన పుణ్యఫలం దక్కుతుందన్నారు.

# రోడ్డుప్రమాదబాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడిన వారిని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. గండ్లవేడులో ఓ కార్యక్రమంలో పాల్గొని వస్తున్న మేకపాటికి ఈప్రమాదం జరిగిన సమాచారం అందగానే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి గాయపడి చికిత్సపొందుతున్నవారిని పరామర్శించారు. ప్రమాదం వివరాలను ఆయన పోలీస్ అధికారులనడిగి తెలుసుకున్నారు. చిక్తిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు ఇక్కడికి వచ్చి ఉన్న స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనితో , హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నంలతో మేకపాటి మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. మృతులకు సంతాపం తెలిపిన మేకపాటి ఆయా కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి తగిన సూచికబోర్డులు ఏర్పాటు గురించి సంబంధిత అధికారులతో మాట్లాడుతానని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.



# పంచాయతీ సాధారణ సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ సాధారణ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి సర్పంచ్ ఎన్.సుజనా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమావేశ అజెండా అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. అలాగే గ్రామ అభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలను సభ్యులు స్వీకరించారు. అలాగే పంచాయతీ అభివృద్ధిలో పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన జమ ఖర్చుల వివరాలను సభ్యులకు తెలియజేశారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు వినియోగించడంలో పనుల యొక్క ప్రాతిపదికన చేపడతామని తెలిపారు. ఇంటి పన్నులు నీటి పన్నులు సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ వ్యవస్థ మెరుగుపరచడం కోసం దాంతోపాటు విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు ఎక్కడెక్కడ ఉన్నాయో లేవో ఎక్కడ అవసరమవుతున్నాయోనని సమీక్షించారు. స్తంభాలు ఉపయోగకరంగా లేనియెడల గుర్తించి నూతన స్తంభాల ఏర్పాటుకు పంచాయతీ కృషి చేస్తుందన్నారు. అలాగే పంచాయతీకి అవసరమైన స్తంభాలను అందజేయాలని ట్రాన్స్కో అధికారులకు లేఖ రాసినట్లు వారు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి చెందాలంటే పంచాయతీకి చెందాల్సిన పనులు అన్నింటిని సకాలంలో చెల్లించి నట్లయితే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వేలు ఉంటుందని తెలిపారు. కాబట్టి సభ్యులు పంచాయతీ అభివృద్ధి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈవో గోపి శ్రీనివాసులు పంచాయతీ సిబ్బంది సభ్యులు ఉన్నారు.

# మొక్కలునాటడం భావితరాలకు ప్రయోజనం : ఎంవీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మొక్కలు విరివిగా నాటిపెంచడం భావితరాలకు అత్యంత ప్రయోజనమని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. ఆత్మకూరు రవాణాశాఖ కార్యాలయంలో గురువారం ప్రపంచపర్యావరణదినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా సమాజంలోని అన్నివర్గాల వారు తమవంతుగా మొక్కలు నాటిపెంచడం అత్యంత ప్రయోజనకరమన్నారు. పర్యావరణ పరిక్షణ కోసం ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల ఆవరణల్లో, ఖాళీప్రదేశాల్లో అధికంగా మొక్కలు నాటాలని, వాటిని శ్రద్ధతో పెంచాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని రాములు కోరారు. రోడ్లవెంబడి, ఇళ్ళ ఆవరణల్లో కూడా మొక్కలు నాటాలని ఆయన కోరారు. మానవమనుగడకు చెట్లు ఎంతో ఆధారమని ఆయన పేర్కొన్నారు. మొక్కలునాటి పెంచడం పట్ల ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా భావితరాలను దృష్టిలో ఉంచుకొని తమవంతు బాధ్యతగా అధికంగా మొక్కలు నాటాలని రాములు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వాహనాల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిరమన గ్రామ వైసీపీ నాయకులు గోడా భాస్కర్‌రెడ్డి తండ్రి రమణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను గురువారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా గోడా రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

## అవగాహనా ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రతి జీవికీ జీవనాధారమైన ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణా చర్యలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.కార్తీక్, కమిషనర్ వై.ఓ నందన్‌లు ఆకాంక్షించారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, నెల్లూరు నగర పాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ డింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ అంశంపై అవగాహనా ర్యాలీని గురువారం ఉదయం నిర్వహించారు. స్థానిక వీఆర్ కళాశాల కూడలి నుంచి ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ పర్యావరణహిత ప్రతిజ్ఞను చేయించారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార సంచులను మాత్రమే వినియోగించాలని సూచిస్తూ అందరికీ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణంపై అవగాహన, సమస్యల పరిష్కారానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏడాది జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని జరపాలని తీర్మానం చేసిందని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్, అడవుల నరికివేత, గాలి కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం వంటివి ప్రధాన పర్యావరణానికి సమస్యలపై కార్యాచరణ కోసం ఏటా 143 దేశాలు పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకుందని వివరించారు. పర్యావరణంపై ప్రజలకు అవగాహన పెంచడానికి ఒక్కో సంవత్సరం ఒక్కో థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే పరిరక్షణా ర్యాలీని చేపట్టామని కలెక్టర్ తెలిపారు. వాతావరణంలో వచ్చే మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, సునామీలు, అగ్ని పర్వతాలు బద్దలవడం, ఇండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల మానవాళిపై పెను ప్రభావం పడుతోందని, ప్రజలంతా బాధ్యతగా భావించి తమ పరిధిలో కాలుష్య నియంత్రణ చర్యలు పాటించాలని కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. సమస్త జీవవాళి మనుగడకు అవసరమైన పర్యావరణాన్ని పరిరక్షించుకుని, రాబోయే తరాలకు ఆరోగ్యమైన భవిష్యత్తును అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగంపై నియంత్రణ, జౌళి సంచుల వాడకం, విద్యుత్ ఆదా, సోలార్ వస్తువుల వినియోగం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, కాలుష్య ఉద్గారాల నియంత్రణ, తక్కువ దూరాలకు సైక్లింగ్, సాధ్యమయినంతవరకు ప్రజా రవాణా వాడటం, ఎలివేటర్ బదులుగా మెట్లను వాడటం వంటి చర్యలతో మార్పుకోసం ప్రయత్నించాలని కమిషనర్ కోరారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన ర్యాలీలు, నడక పోటీలు, మారథాన్ వంటి వినూత్న కార్యక్రమాలను క్రమంతప్పకుండా అమలు చేయనున్నామని కమిషనర్ తెలిపారు. వివిధ రకాల ప్రోత్సాహక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెంచి, కాలుష్యరహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములయ్యేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని కమిషనర్ వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణా ర్యాలీలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ అశోక్ కుమార్, నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అటవీ శాఖ సిబ్బంది, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, గ్రామ/వార్డు సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక 30వ డివిజన్ శ్రామిక నగర్, కొత్తూరు ప్రాంతంలోని నగరవనం ప్రాంతాల్లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమాల్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ నియోజకవర్గం నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఆర్.డి.ఓ అనూషలతో కలిసి కమిషనర్ పాల్గొన్నారు. సచివాలయ కార్యదర్శులు, ప్రజలతో పర్యావరణ సంరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మొక్కలను పంపిణీ చేసి సంరక్షించాలని సూచించారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- కూంబింగ్లు.. గాలింపు చర్యలు ముమ్మరం
- ఠాణాలు, రహస్యమార్గాల్లో పటిష్టమైన నిఘా చర్యలు
- నెల్లూరు రేంజ్ అటవీ క్షేత్రస్థాయి అధికారి ఎస్ మాల్యాద్రి



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా ఆదేశానుసారం ప్రకృతి ప్రసాదించిన అరుదైన ఎర్ర చందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా చర్యలతో సెక్షన్లు, బీట్ల వారిగా అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు నెల్లూరు రేంజ్ అటవీ టెరిటో రియల్ విభాగం అధికారి ఎస్.మాల్యాద్రి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ హెడ్‌ఎల్ సుబ్బరాయుడు నేతృత్వంలో రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ అద్యక్షతన, డిఎస్పీ జి.బాలిరెడ్డి మార్గదర్శక నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్కంట్రోల్ ఆరి కృపానందంకు చెందిన ఆర్ఎస్ఐ రాఘవేంద్ర టీమ్ కలిసి నెల్లూరు జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా ఆదేశానుసారం నెల్లూరు అటవీ టెరిటోరియల్ రేంజ్ క్షేత్రస్థాయి అధికారినైన తాను సహచర అధికారులు, సిబ్బందితో కలిసి కూంబింగ్లు, గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఎర్రచందనం ఆధారిత ప్రాంతాలోని అటవీ తనికీ కేంద్రాలు (ఠాణాలు), డంప్ చేసే ప్రదేశాలు, రహస్యమార్గాల్లో పటిష్టమైన నిఘా చర్యలతో దాడులకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా జీవవైవిధ్య పరిరక్షణలో అత్యంత కీలకమైన అటవీశాఖ పర్యవేక్షణలో అడవిజంతువుల సంరక్షణకు ప్రత్యేక యాక్షన్ప్లాన్ రూపొందించడం జరిగిందని, అభయారణ్యాల్లో స్వేచ్ఛగా సంచిరించే వన్యజాతుల మనుగడకు విఘాతం కలిగించే యత్నాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో పాతముద్దాయిలు తిరిగి ఎర్ర చందనం స్మగ్లింగ్ కలాపాలకు పూనుకుంటున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. ఒక్క ఎర్రచందనం చెట్టు నేలకూలడంగానీ, దుంగలు జిల్లా సరిహద్దులు దాటించే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, స్మగ్లర్ల ఆటలు కట్టిందుకు అన్ని రకాలుగా యాక్షన్ ప్లాన్ కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సా హం, ఉన్నతాధికారుల మార్గదర్శక ఆదేశాలు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సమన్వయంతో ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.

## 54వ రోజుకు చేరుకున్న మజ్జిగ చలివేంద్రం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జనసేనపార్టీనేత ఎపి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో సీనియర్ నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్ ఆధ్వర్యంలో ఆమని గార్డెన్ వద్దఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చలివేంద్రం నందు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. నేటికి 54వ రోజుకుచేరుకుంది.

# ఎంపీడీవో కార్యాలయానికి తాళాలు

- ఎంపీడీవో కార్యాలయం ఎక్కడో తెలియక ప్రజల అవస్థలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఇటీవల నూతనంగా ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అట్టహాసంగా ప్రారంభించారు. అయితే ఎంపీడీవో కార్యాలయం తాళాలు వేసి దర్శనమిస్తుండడంతో, మండలం నలుమూలల నుంచి ఎంపీడీవో కోసం వచ్చిన ప్రజలు వెనుదురిగి వెళ్తుండడం కనిపిస్తోంది. కారణం ఇక్కడ సమాధానం చెప్పేవాళ్లు కరువు అవటమే. ఇందుకు నిదర్శనం గురువారం 11:30 దాటినా కార్యాలయానికి తాళాలు వేసి ఉండటం ఇక్కడ సమాధానం చెప్పేవాళ్లు ఎవరు లేకపోవడమే. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుని ఎంపీడీవో కార్యాలయం ఎప్పుడు తెరచి ఉంచేలా చూసి, ప్రజలకు సమాధానం చెప్పేందుకు ఎవరో ఒకరిని ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పీఏసీఎస్ కార్యాలయంలో మొక్కలు నాటిన సీఈవో



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో సీఈవో మేకల రమణయ్య తమ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వాతావరణం కాలుష్యంతో నిండిందని దీనికి మొక్కలు పెంచడం ప్రధాన పరిష్కారం అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనగా వృక్షాలను మనం రక్షించినట్లయితే అవి మనల్ని రక్షిస్తాయని చెప్తారు అందుచేత ప్రతి ఒక్కరూ ఒక మొక్కను తప్పనిసరిగా నాటి పెంచాలని ఆయన తెలిపారు. అందులో భాగంగానే కార్యాలయంలో మొక్కలు నాటుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఎం.శ్రీనివాసరెడ్డి రాధా ఇతర సిబ్బంది ఉన్నారు.

## విరివిగా మొక్కలు నాటాలి : కమీషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అన్నివర్గాల వారు విరివిగా మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణదినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణ, ఆర్‌అండ్‌బి అతిధిగృహ ఆవరణలో అటవీ అధికారులు, తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. భావితరాలకోసం, పర్యావరణపరిరక్షణకోసం, వాతావరణసమతుల్యత కోసం, సకాలంలో సమాంతరంగా సక్రమంగా వర్షాలు కురిసేందుకోసం చెట్లు అధికంగా అవసరమని, అందుకుగాను సమాజంలోని అన్ని వర్గాలవారు మొక్కలు నాటిపెంచడం కర్తవ్యంగా భావించాలని, అవకాశం ఉన్నచోట్లంతా విరివిగా మొక్కలు నాటి పెంచాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్‌రేంజ్ శేఖర్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్ధార్, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, సూరా భాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్యాయాదవ్, గంధళ్ళ వేణు, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, కార్యాలయ సిబ్బంది, అటవీసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే స్పెషల్ గ్రీవెన్స్ డే



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడం కోసమే స్పెషల్ గ్రీవెన్స్ డేలు నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు ఆర్డీవో బి పావని పేర్కొన్నారు గురువారం ఏఎస్పేట మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన స్పెషల్ గ్రీవెన్స్ డేకు ఆత్మకూరు ఆర్డీవో పావని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆర్డిఓబి పావని మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నెలలో రెండు మండలాల్లో స్పెషల్ గ్రీవెన్స్ డేలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం ఏఎస్పేట తహసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మొత్తం 24 అర్జీలు వచ్చాయని అందులో అధికంగా 18 భూ సమస్యలపై అర్జీలు వచ్చాయని ఆరు అర్జీలు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన వివిధ అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హసనాపురం గ్రామంలో ప్రభుత్వ భూములను కొందరు ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తున్నారని గత 8 నెలల నుండి ఇప్పటివరకు మూడు అర్జీలు అన్ని శాఖలకు అందజేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు స్పెషల్ గ్రీవెన్స్ డేలో ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు అలాగే ప్రైవేటు వ్యక్తులచే ఇంటి పన్నులను వసూలు చేయిస్తున్నారని ఆర్డీవో దృష్టికి హసనాపురం గ్రామస్తులు తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆర్డిఓ ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు అలాగే పందిపాడు గ్రామంలో జరిగిన రి సర్వేలో తమకు చెందిన భూమిని మరొకరి పేరు పైన వచ్చిందని సరి చేయాలని గ్రామానికి చెందిన కప్పల వెంకటస్వామి అభ్యర్థించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డిలు గ్రామాల నాయకులు ఆర్డీవోకు వివరించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాహసిల్దార్ జి.వెంకటేశ్వర్లు ఎంపీడీవో ప్రసన్నకుమారి డిఐ శ్రీనివాసులు రీ సర్వే సతీష్ మండల సర్వేయర్ గౌస్ బాషా వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవమనుగడకు ఆధారం చెట్లు : టీడీపీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మానవమనుగడకు ఆధారం చెట్లు అని, అందరూ విరివిగా మొక్కలు నాటిపెంచడం అలవాటు చేసుకోవాలని ఆత్మకూరు తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నారంపేటవద్ద ఎంఎస్ఎంఈ (పారిశ్రామిక) పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకోసం, భావితరాల కోసం మొక్కలు నాటడం, వాటని పెంచడం చాలా అవసరమన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండేలా మొక్కలు నాటడం అత్యంతావశ్యకమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంకు చెందిన మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, ఎన్ఆర్‌యిజిఎస్ ఏపిడి ప్రతాప్‌రెడ్డి, ఏపివో మధుసూధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఏడాది పాలన విజయోత్సవ సంబరాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో బుధవారం జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ విజయోత్సవ సంబ రాలని కోలాహలంగా నిర్వహించారు. బాణాసంచా పెద్ద ఎత్తున కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకలుగా దీపావళి, దసరా వంటి పండుగ లను చేసుకోవడం మన ఆనవాయితీ అని, అదే ఆనవాయితీ కొన సాగింపుగా, ఐదేళ్ల దుర్మార్గపు వైసీపీ పాలన పూర్తయి ఏడాది అయిన సంద ర్భంగా తమ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ వేడుకను పండుగ వాతావరణంలో చేసుకున్నామన్నారు. జగన్ దుర్మార్గపు పాలన అంతమై నేటికీ సంవత్సరం పూర్తయిందని, ఈరోజు ఎంతో ముఖ్యమైందని పేర్కొన్నారు. 2024 జూన్ 4వ తేదీ, ఆరోజు ఐదేళ్ల జగన్ పాలన అంత మైన రోజని, ఐదేళ్ల నిర్బంధానికి తెరపడిన రోజని, స్వేచ్ఛకు పడిన సర్కారీ సంకెళ్లు తెగిపడిన రోజని, కేసులు, అరెస్టులు, నిర్బంధాలతో ఐదేళ్లపాటు రాష్ట్ర మొత్తాన్ని భయం గుప్పెట్లో నిలబెట్టిన నాటి పాలనకు చరమగీతం పాడిన రోజని, ఐదేళ్ల వైసిపి నిరంకుశ పాలనకు తెర దించుతూ కూటమి పార్టీలకు ప్రజలు బ్రహ్మరథం పట్టిన రోజని శ్రీధర్ పేర్కొన్నారు. ఆ ఐదు సంవత్సరాల వైసిపి దుర్మార్గపు పాలనకు ఆత్మకూరు జనసేన పార్టీ కూడా బాధితురాలే అని తెలిపారు. అనంతసాగరం మండలం పడమటి కంభంపాడులో అక్రమ ఇసుక రవాణాను నిలదీశా మంటూ పోలీసుల నిర్బంధాలను జనసేన పార్టీ ఎదుర్కొందని గుర్తు చేశారు. అదేవిధంగా సంగం మండలం దువ్వూరు గ్రామంలో అక్రమ ఇసుక లారీల తరలింపును అడ్డుకున్న కారణంగా వైసిపి నాయకుల భౌతిక దాడులకు జనసేన పార్టీ గురైందని తెలియజేశారు. అదేవిధంగా ఏఎస్ పేట మండలం, పెద్ద అబ్బిపురం గ్రామంలో పంచాయతీలో జరిగిన అవినీతిని ప్రశ్నించిన కారణంగా మా జనసైనికునికి చెందిన నాలుగు ఎకరాల మామిడి చెట్లను నరికి వేసిన అమానవీయ ఘటనను గుర్తు చేశారు. ఇంతటి నిర్బంధాలను, దాడులను ఎదుర్కొంటూ కూడా నియోజకవర్గ రైతాంగాన్ని కలుపుకొని చుక్కల భూముల రైతులకు వెన్నుదన్నుగా నిలబడి సాధించిన విజయం జనసేన పార్టీ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు.ఇంతటి అద్భుతమైన రోజును పండుగ వాతావరణం లో చేసుకోవాలన్న తమ జనసేన పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు ఈరోజు వీర మహిళలందరూ రంగవల్లులు తీర్చిదిద్ది పండుగను తలపింప చేశారని శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మా వీర మహిళలందరికీ అభినందనలు తెలుపుతున్నానని శ్రీధర్ తెలిపారు. పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు భాగస్వామ్యులవ్వండి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని బుచ్చిరెడ్డిపాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం విద్యాశాఖ కార్యాలయం వద్ద గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ఉద్యమంలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కదలాలన్నారు. భూతాపం, అకాల వర్షాలు, భూకంపాలు, సునామీ వంటి విపత్తులకు పర్యావరణాన్ని విధ్వంసం చేయడమే కారణమని తెలిపారు. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే భావితరాలకు కన్నీరు మిగులుతుందని పేర్కొన్నారు. వారసత్వంగా ఆస్తులు, అంతస్తులు ఇవ్వడం కాదని, స్వచ్ఛమైన పర్యావరణాన్ని కానుకగా అందరం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం. దిలీప్ కుమార్, పాతపాటి వెంకటరత్నం, పర్యావరణ మిత్ర పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్, మత్స శాఖా అభివృద్ధి అధికారి ఏ.పొట్టయ్య, రిటైర్డ్ లైబ్రేరియన్ భూపతి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిర్పీలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

## ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడారు. స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తిరస్కరించడానికి, తగ్గించడానికి, పునర్వినియోగం చేయడానికి, రీసైకిల్ చేయడానికిపునరాలోచించడానికి కృషి చేయాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్లాస్టిక్ సమస్య పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీలను సమీకరించడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం నేతృత్వంలోని బీట్ ది ప్లాస్టిక్ పొల్యూషన్ కార్యక్రమం ప్రధానఉద్దేశ్యమన్నారు.అదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఉద్యోగులు పోర్ట్ పరిసర ప్రాంతంలో మొక్కలను నాటారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ పర్యావరణ శాఖ నిర్వహించిన వివిధ




పోటీల విజేతలకు సీఈఓ బహుమతులు అందజేశారు. బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్ అనే ఈ సంవత్సరం ఇతివృత్తం ఆధారంగా పోటీలు నిర్వహించడంతోపాటు ఉద్యోగులు కార్మికులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు జరిపినారు. ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యార్థులకు విద్యా శాఖ వేసవి సెలవులు ప్రకటిం చిన అనంతరం విద్యార్థుల్లో పఠన శక్తి సృజనాత్మక విలువలు పెంపొందించుకొనుటకై రాష్ట్రం లోని గ్రంథాలయాల్లో ఏప్రిల్ 28వ తేదీ నుండి ఈనెల 6 వరకు 40 రోజులపాటు వేసవి విజ్ఞాన తరగతులు ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా మర్రిపాడుశాఖ గ్రంథాలయంలో ప్రతి బుధ గురువారాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించి విద్యార్థుల్లో నైపుణ్యాలు అనగా పేపర్ క్రాఫ్ట్ డ్రాయింగ్ కథలు చెప్పడం క్విజ్ ఆటపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలో చివరి రోజు లైబ్రేరియన్ నారాయణరావు మాట్లాడుతూ.. శిక్షణ శిబిరాల నిర్వహణలో తనకు సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రంథాలయం, సచివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ ఏఎన్ఎం, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్.. ప్రసన్న

- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న తప్పుడు మాటలపై కోవూరు టీడీపీ నేతల ధ్వజం
- వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి నీకు లేదు
- గ్రావెల్, మద్యం, ఇసుక కుంభకోణాలు చేసిన నువ్వా మాట్లాడేది
- బ్రోకర్లంతా నీ చుట్టూనే ఉన్నారు, మా దగ్గర పని చేసే నాయకులున్నారు
- వేమిరెడ్డి దంపతుల సమక్షంలో కోవూరు అభివృద్ధి
- ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసింది
- హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోంది




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తప్పుడు మాటలపై కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. వేమిరెడ్డి దంపతులపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రసన్నకుమార్‌పై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. బ్రోకర్లంతా ఆయన చుట్టూనే ఉన్నారని, పని చేసే నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డి దంపతుల నడుస్తున్నారని వివరించారు. గురువారం కోవూరులోని కల్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోవూరు మండలపార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొడవలూరు మండలపార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, ఎస్సీ సెల్ నాయకుడు దారా విజయబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పీఎల్ రావు, చెంచు కిషోర్, ఇంతా మల్లారెడ్డి, ఇందుకూరుపేట సీనియర్ నాయకులు వీరేంద్ర, జనసేన నాయకులు అశోక్ కుమార్ వంటివారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. 2019లో ఎన్నికలు చేయడానికి కూడా డబ్బు లేక అప్పుల పాలైన నీకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలు చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. అలాంటిది వేమిరెడ్డి దంపతులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. అప్పుల పాలైన ప్రసన్నకుమార్ రెడ్డి ప్రస్తుతం 50 కోట్లతో భవనం నిర్మిస్తున్నాడని, ఎన్ని అక్రమాలు చేస్తే ఇంత భవనం నిర్మిస్తున్నాడో సమాధానం చెప్పాలన్నారు. ప్రసన్న భాష, యాస పద్ధతి మార్చుకోవాలని హితబోధ చేశారు. ప్రజలకు సేవ చేయడానికి వేమిరెడ్డి దంపతులు రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజలకు సేవ చేస్తూనే ముందుకు సాగుతున్నారన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమకు క్రమశిక్షణ నేర్పారని, అందుకే తాము సైలెంట్‌గా ఉంటున్నామన్నారు. ప్రసన్న లాంటి బ్రోకర్ రాజకీయాలు తమకు చేతకావని చెప్పారు. పార్టీ ఇంచార్జిలు గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతున్న సంగతి గమనించాలని, కూటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని, నాయకులను కాపాడుకోలేని దుస్థితిలో వైసీపీ ఉందని ఘాటుగా విమర్శించారు. గతంలో చైర్మన్ పదవులను అమ్ముకున్న చరిత్ర ప్రసన్నకుమార్ రెడ్డిదని ధ్వజమెత్తారు. ఈవీఎంలు అంటున్న ప్రసన్నకుమార్.. 2009, 2012, 2019లో ఎలా గెలిచారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పారు. వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే.. తాము కూడా సరైన రీతిలో ఎదురుదాడికి దిగుతామన్నారు. 2019లో ఇచ్చిన ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే ఉందని, అందుకే 2024లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. వెన్నుపోటు పొడిచిన వాళ్లే వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. వేమిరెడ్డి దంపతుల మీద అవాకులు, చెవాకులు పేలితే సరైన జవాబు ఇస్తామన్నారు. కోవూరులో పాత, కొత్త నాయకులు కలిసి పనిచేస్తున్నారని, వారందరికీ వేమిరెడ్డి దంపతులు అండగా ఉన్నారన్నారు. వైసీపీకి ప్రజలు రెడ్‌లైట్ వేశారు కాబట్టే ఇంట్లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. నమ్మి ప్రోత్సహించిన చంద్రబాబుకి వెన్నుపోటు పొడిచిన చరిత్ర ప్రసన్న కుమార్‌రెడ్డిదేనని గుర్తు చేశారు. వైసీపీ అంటే బందిపోటు పార్టీ అని, గత ఐదేళ్లు బందిపోట్ల పాలన చేసిన పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్లను 3 వేల నుంచి 4 వేలకు, 6 వేలకు పెంచి అందిస్తోందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందే మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి పాలనలో ఒక్క వ్యక్తికి కూడా పింఛను తొలగించిన చరిత్ర లేదన్నారు. వేమిరెడ్డి దంపతులు.. దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ దగ్గర నుంచి వీపీఆర్ వాటర్ ప్లాంట్లు, రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నారన్నారు. సొంత చెల్లికి, తల్లికి, నాయకులకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఉందని చెప్పారు. గ్రామాల్లో ప్రసన్నకుమార్ రెడ్డి అక్రమ కలెక్షన్లు తట్టుకోలేక వైసీపీ కార్యకర్తలు పార్టీ మారుతున్నారని చెప్పారు. పెన్నా కరకట్ట మొత్తాన్ని దోచుకుతిన్న ప్రసన్న కుమార్ రెడ్డి నీచపు బతుకు నెల్లూరు జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాలి గోటికి కూడా సరిపోని ప్రసన్న కుమార్ రెడ్డి.. ఆయన్ను విమర్శించడం సరికాదని చెప్పారు. మరొకసారి వేమిరెడ్డి దంపతులను గాని, కూటమి ప్రభుత్వాన్ని గాని విమర్శిస్తే.. తాము కూడా ప్రసన్న చిట్టా విప్పుతామని హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీరెడ్డి, బుచ్చి టౌన్ పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, ఇందుకూరుపేట మండలపార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్‌రెడ్డి, విడవలూరు మండలాధ్యక్షులు ఏటూరి శ్రీహరిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కుప్పం రాజశేఖర్‌కి నెల్లూరు పార్లమెంట్ మీడియా టీడీపీ కో-ఆర్డినేటర్, నెల్లూరు రూరల్ పొలిటికల్ మేనేజర్ జలదంకి సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

– నెల్లూరు, మేజర్‌న్యూస్ :


## 8న ఆనం వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ

### ఆనం రంగ మయూర్ రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 8న ఆనం వెంకట్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు ఆనం రంగ మయూర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మైపాడు సెంటర్లోని కృష్ణవేణి స్కూల్లో గురువారం సాయంత్రం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరినాథపురం సెంటర్ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయం ఎదురుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల నేపథ్యంలో అప్పటివరకు ఉన్న అనం వెంకట్ రెడ్డి విగ్రహాన్ని అక్కడ నుంచి తీసి పక్కన పెట్టారన్నారు.. బ్రిడ్జి పనులు పూర్తి కావడంతో తిరిగి ఆనం వెంకటరెడ్డి విగ్రహాన్ని అక్కడ ప్రతిష్టిస్తున్నామన్నారు. నెల్లూరు నగర ప్రజలకు ఆనం వెంకటరెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. నేటి తరానికి ఆనం వెంకటరెడ్డిని గుర్తు చేసేందుకు ఈ ప్రయత్నమన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా రాష్ట్ర మంత్రిగా ఆనం వెంకటరెడ్డి విశేషమైన సేవలు అందించారన్నారు. 8వ తేదీన జరిగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## మల్లికార్జునస్వామిని దర్శించుకున్న లోకాయుక్త జస్టిస్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారిని గురువారం రాష్ట్ర ఉప లోకాయుక్త జస్టిస్ పగిడి రజనీరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అతిధులు ఆలయ ప్రదక్షిణం చేసి శ్రీస్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అతిధిలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి సహస్రనామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ, శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి అతిధులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

# అభివృద్ధి పనులలో ప్రజలంతా భాగస్వాములు కండి : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో భూగర్భ డ్రైన్ వ్యవస్థను ఏర్పాటు చేసి, కేవలం ఒక్క రూపాయికే ఇంటికి డ్రైన్ కనెక్షన్ను అనుసంధానించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని కమిషనర్ వై.ఓ నందన్ అభిప్రాయపడ్డారు. నగరవ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల వివరాలను తెలియజేసేందుకు కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఆలోచనల మేరకు నగర వ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులలో భూగర్భ డ్రైను వ్యవస్థ ఏర్పాటు అత్యంత కీలకమని తెలిపారు. అధునాతన నగరాల నిర్మాణానికి అవసరమైన భూగర్భ డ్రైను వ్యవస్థను నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని హర్షం వ్యక్త చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రజలకు స్వచ్ఛమైన, పరిశుద్ధమైన తాగునీటిని అందించేందుకు ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలందరూ కేవలం 2 రూపాయలకే 20 లీటర్ల తాగు నీటిని పొందవచ్చని కమిషనర్ తెలియజేశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు తొలుతగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నగరపాలక సంస్థకు చెందిన కార్యాలయాల్లో ప్లాంట్లను ఏర్పాటు చేసి తాగునీటిని అందించనున్నామని కమిషనర్ వివరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మరింత మెరుగైన వసతులను కల్పించేందుకు, అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టేందుకు అవసరమైన నిధులను సమకూర్చుకునేందుకు రీ సర్వే ద్వారా "ఆస్తికి తగిన పన్ను సవరణ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పన్నులను అదనంగా పెంచడం లేదని కమిషనర్ స్పష్టం చేశారు. నగరవ్యాప్తంగా జరుగుతున్న రీ సర్వే క్రమబద్ధీకరణలో భాగంగా ప్రతి భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకురావడం, అసెస్మెంట్ డిమాండ్ కు భవన నిర్మాణ కొలతలను సరిపోల్చడం, అదనపు నిర్మాణానికి తగిన విధమైన డిమాండ్ ను విధించడం, పన్నులను సవరించుకోవడం తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలందరూ రీ సర్వేలో పూర్తి వివరాలను అందజేసి ప్రణాళిక బద్ధమైన పన్నుల నిర్వహణకు సహకరించాలని కమిషనర్ కోరారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణకు గాను మున్సిపల్ శాఖ నుంచి 15 నూతన స్వీపింగ్ మిషన్లు మంజూరు అయ్యాయని, రాత్రి వేళల్లో సమర్ధవంతంగా వాటిని వినియోగించి ప్రధాన రోడ్లను, ఫ్లై ఓవర్లను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. గతంలో అల్లీపురం డంపింగ్ యార్డ్ నుంచి దొంతాలి డంపింగ్ యార్డ్ కు వ్యర్ధాలను తరలించేందుకు సుమారుగా ప్రతినెల 30 లక్షల రూపాయలు ఖర్చు అయ్యేవని, ప్రస్తుతం 24 క్యూబిక్ మీటర్స్ కెపాసిటీ గల 6 బిగ్ కాంపాక్టర్స్ వాహనాల ద్వారా వ్యర్ధాలను రవాణా చేస్తున్నామని, వీటి నిర్వహణ ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థకు ఏడాదికి సుమారుగా ఐదు కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని వెల్లడించారు. అదేవిధంగా త్వరలో 100 ఎలక్ట్రిక్ ఆటోలను చెత్త సేకరణకు నెల్లూరు నగర పాలక సంస్థ కొనుగోలు చేయనుందని, ఆటోల ద్వారా అన్ని డివిజన్లలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయగలమని కమిషనర్ స్పష్టం చేశారు. అల్లీపురం డంపింగ్ యార్డ్ లోని సుమారు 50 వేల టన్నుల లెగసీ వేస్ట్ ను బయో మైనింగ్ ప్రాసెస్ ద్వారా రీసైకిల్ చేయగలిగామని, అదేవిధంగా దొంతాలిలోని రెండు లక్షల టన్నుల వ్యర్ధాలను కూడా ప్రాసెస్ చేయనున్నామని కమిషనర్ పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆలోచనలతో దొంతాలి డంపింగ్ యార్డ్ సమీపంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ను నూతనంగా నిర్మించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యంగా కార్పొరేషన్ కు చెల్లించాల్సిన ఆస్తి, తాగునీటి, ఖాళీ స్థలం పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ ఆకాంక్షించారు.

### యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఇప్పటివరకు నగరవ్యాప్తంగా లక్ష మందికి పైగా ప్రజలు యోగాభ్యాసంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, 1000 మంది వరకు ట్రైనర్లను గుర్తించామని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో ఒక యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఔత్సాహికులకు యోగాభ్యాసం చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. జూన్ 6 శుక్రవారం నాడు ఉదయం 7 గంటలకు స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న యోగాంధ్ర మెగా ఈవెంట్లో ఆసక్తి కలిగిన ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు.

# పదవి విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

### నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సుదీర్ఘకాలం సేవలందించి పదవి విరమణ చేస్తున్న పలువురు పోలీసు అధికారులకు గురువారం ఆత్మీయ ఘన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఏఎస్ఐ వై విజయ్ కుమార్, ఏఎస్ఐ కె.జయరాజు, హెడ్ కానిస్టేబుల్ ఎస్‌డి అహ్మద్, హెూంగార్డ్ ఏ.మాల్యాద్రి, లను వారు పోలీస్ డిపార్ట్మెంట్ కి చేసిన సేవలు గురించి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. అనంతరం వారిని సతి సమేతంగా ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ప్రతినిత్యం సవాలులతో కూడుకున్నది. సుదీర్ఘకాలం పాటు పోలీసు శాఖలో పని చేసి,ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం చాలా అదృష్ట మని, వృత్తి బాధ్యతలలో పదవీ విరమణ అనేది సహజమని, మీరు ఇంత నిబద్ధతగా విధులు నిర్వర్తించడానికి వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారని తెలిపారు. పదవి విరమణ చెందిన మీరు ఎప్పటికీ మా కుటుంబ సభ్యులేనని ఏ సమస్య ఉన్నా, ఏ సహాయం కావాలన్నా తనను స్వయంగా సంప్రదించవచ్చని, తమకి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా మిగిలిన మీ జీవితాన్ని దైవ దర్శనాలకు, విహార యాత్రలకు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపడానికి కేటాయిస్తూ, ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి




సారించాలని తెలియజేస్తూ, పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు.పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో వారి అనుభవాలను పంచుకుంటూ, భావోద్వేగానికి లోనై పోలీస్ శాఖను విడిచి వెళుతున్నందుకు ఎంతో బాధగా ఉందని వారి యొక్క భావాన్ని వ్యక్తపరిచారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఎస్పీ జి.కృష్ణకాంత్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, హెూంగార్డ్ డీఎస్పీ ఎన్‌వి రమణ, ఏవో చంద్రమౌళి, ఎస్‌బి-1 సిఐ, ఆర్ఐ వెల్ఫేర్, ఆర్ ఐఅడ్మిన్, ఆర్ఐఎంటి , ఆర్ఐ హెచ్జి, సౌత్ ట్రాఫిక్ సిఐలు, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మలుపు తిరిగిన కాకాణి కేసు

- మూడు రోజుల కస్టడీ కి కాకాణి
- బెయిల్ పై వాదనల కోసం స్పెషల్ పీపీ నియామకం
- జీఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం


**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** మైనింగ్ వ్యవహారాలలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై పొదలకూరు పోలీసులు పెట్టిన కేసులో మూడు రోజుల పాటు పోలీసులకు కస్టడీ కి ఇస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనకు సంబంధించిన రెండు ప్రధానమైన పిటిషన్లపై గురువారం న్యాయస్థానం ఉత్తర్వులు వెలువరించాల్సి ఉండగా ఒక పిటీషన్‌లో గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా కాకాణిని బెయిల్ పై విడుదల చేయాలా వద్దా అనే పిటీషన్ పై వాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3న జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బి.రాజేంద్రప్రసాద్‌ను నియమిస్తూ జీవో జారీ చేసింది. కాగా గురువారం రాజేంద్రప్రసాద్ తన నియామకపు ఉత్తర్వులను న్యాయమూర్తికి అందజేసి ఈ కేసులో పోలీసుల తరపున వాదనలు వినిపించేందుకు కొంత సమయం కోరారు. దీంతో న్యాయమూర్తి కేసును జూన్ 9కు వాయిదా వేసి ఆరోజు బెయిల్ పిటీషన్ పైఇరుపక్షాల వాదనలు వినిపించాలని పేర్కొన్నారు. దీంతో ఈ కేసు మలుపు తిరిగింది. కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో ఇప్పటివరకు నాయుడుపేట కోర్టుకు సంబంధించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేదార్నాథ్ వాదనలు వినిపిస్తూ ఉన్నారు అయితే ఈ కేసు ప్రతిష్టాత్మకమైనది కావడంతో ఈ కేసులో సరి అయిన వాదనలు వినిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బి.రాజేంద్రప్రసాద్‌ను స్పెషల్ పీపీగా నియమించింది కోట్ల రూపాయలకు సంబంధించిన అవినీతి ఆరోపణల కేసు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాజేంద్రప్రసాద్ ను నియమించినట్లు తెలుస్తోంది.

### మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా గుర్తించాలి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున్ యాదవ్ అన్నారు. గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రణ చేయాలంటే చెట్లు పెంపకం చాలా అవసరం అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో కాలుష్యం నిర్మూలన కూడా ముఖ్యమైన విషయాన్ని అధికారులు గుర్తించాలని పార్టీ అధ్యక్షులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈఐఎల్ ఎనర్జీలో మొక్కలు నాటే కార్యక్రమం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ గురువారం సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ జనరేషన్ కాంప్లెక్స్‌లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రాజెక్ట్ యాజమాన్యం నిర్వహించింది. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ ఈ కార్యక్రమం చేశారు. పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, పచ్చని భవిష్యత్తుకు దోహదపడటం లక్ష్యంగా కార్యక్రమాన్ని జరిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో కంపెనీ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సునీల్ కుమార్ గుప్తా నేతృత్వంలోని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఉద్యోగులు 1,000 మొక్కలను నాటారు. కాలుష్యాన్ని




నియంత్రణ చేసే ప్రక్రియలో ఇప్పటివరకు ప్రాజెక్ట్ యాజమాన్యం ప్రాజెక్టుతోపాటు గ్రామాల్లో కలిపి 12లక్షల మొక్కలను నాటినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ద్వారా ఎస్ఈఐఎల్ ఎనర్జీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం ఐక్యరాజ్యసమితి థీమ్ ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంకు అనుగుణంగా స్థిరత్వం, పర్యావరణ పరిరక్షణకు తన అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుందన్నారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఉద్యోగుల బృందం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు మార్గదర్శకత్వంలో మైపాడు బీచ్ శుభ్రపరిచే కార్యకలాపాలను కూడా నిర్వహించింది. నెల్లూరు నగరంలో నిర్వహించిన హరిత ర్యాలీ లో పాల్గొన్నట్లు ప్రాజెక్ట్ తెలియజేసింది.